క్లుప్తంగా

సమాజ సేవలో భాగస్వాములు కావాలి



మాచర్ల: పట్టణం, మండల ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి వారి అభివృద్ధికి వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, వనితా చెన్నకేశవ మాచర్లల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు అందజేయడం జరిగిందని అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు, మేడా వెంకట లక్ష్మిలు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్సీ కాలనీలోని రెండు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నేడు పేద విద్యార్థులు చదువుకునేందుకు అనేక వసతులు కల్పిస్తూ విద్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతుందన్నారు. సీఎం జగన్, ప్రభుత్వ విప్ పీఆర్కేలు నియోజక వర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, సెక్రెటరీ పందిరి నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ బచ్చు రాజ్‌కుమార్, చుండూరు సత్యనారాయణ, నేరెళ్ళ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నిఖిత, సరిత, రజని, ఇందిరా, రత్నకృప, తదితరులున్నారు.

మణిపూర్ ఘటనపై శాంతి ర్యాలీ



పిడుగురాళ్ల: మణిపూర్‌లో మహిళలపై జరిగిన దుర్ఘటనకు సంబంధించిన నిందితులను తక్షణమే శిక్షించాలని అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఉస్మాన్ మేస్త్రీ అన్నారు. పట్టణంలో సోమవారం అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులోని షాదీఖానా నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు 1000 మందితో భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు చక్రవర్తికి దోషులను కఠినంగా శిక్షించాలని మెమోరాండం అందజేశారు. ఈసందర్భంగా అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఉస్మాన్ మేస్త్రీ మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్తవ మహిళలపై జరిగిన మారణ కాండ దారుణ మన్నారు. మన భారత దేశంలో అంతర్భాగంగా ఉన్న మణిపూర్ రాష్ట్రంలో గత కొంత కాలంగా దళిత క్రైస్తవ మహిళలపై జరుగుతున్న అల్లర్లల్లో సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. మూడు నెలలుగా దారుణాలు జరుగుతున్నా అక్కడి ప్రభుత్వం స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ గఫార్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండీ జబ్బార్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, అంజుమన్ కమిటీ సెక్రటరీ మస్తాన్‌వలి, ఖిగ్మత్ టౌన్ సోషల్ కమిటీ అధ్యక్షుడు ఎండీ బాబర్, ఎండీ రజాక్, ఎండీ ఖయూమ్, పల్నాడు వక్ఫ్‌బోర్డు వైస్ ఛైర్మన్ ఎండీ రషీద్, జమాతే ఇస్లామ్ హింద్ అధ్యక్షుడు అబ్దుల్ కరీమ్, ఎండీ లతీఫ్, షేక్ ఫరీద్, సయ్యద్ బాషా, ఎండీ అలీం, యూసఫ్ జానీ, కౌన్సిలర్ సైదావలి, ముస్లీం తమ పెద్దలు, యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: గత కొంత కాలంగా మణిపూర్‌లో క్రైస్తవులపై, చర్చిలపై జరుగుతున్న దాడులకు నిరసనగా పట్టణంలోని ఉమ్మడి క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. సుమారు 500ల మందితో ఈ ర్యాలీని పట్టణంలోని లూథరన్‌చర్చి నుంచిఐలాండ్ సెంటర్ మీదుగా పిల్లుట్ల రోడ్డులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నిరసన ప్రదర్శించారు. కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ ఉమ్మడి క్రైస్తవ సంఘ నాయకులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

ఇది ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మహిళకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: జగనన్న ప్రభుత్వం పేదల బాగు కోసం తపిస్తున్న ప్రభుత్వమని గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వంలో కూడా అందించనన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను జగనన్న అందించారని చేసిన మేలును గుర్తించి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కారెంపూడి మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామ పరిధిలోని రోడ్డు మీద ఎస్సీ కాలనీ, నరసింహపురిలోని శ్రీచక్ర సిమెంట్స్ కాలనీలలో ఎమ్మెల్యే పీఆర్కే సోమవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో ప్రతి ఇంటికి ఎమ్మెల్యే పీఆర్కే వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం వారికి చేకూర్చిన లబ్ధిని వారికి వివరించారు. చేకూర్చిన లబ్ధిని తెలిపే కరపత్రం వారికి అందించారు. రాబోయే రోజుల్లో కూడా ఈ సంక్షేమం అభివృద్ధి ఇలాగే కొనసాగేందుకు మరింత మేలును చేకూర్చేందుకు ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సగటున రూ. రెండు లక్షలకు పైగా లబ్ధి చేకూర్చారని అయినా కూడా ఇది ప్రతి పక్షాలకు కంటగింపుగా ఉందన్నారు. ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని మేలు చేసిన వారిని గుర్తుంచుకుంటే అభివృద్ధికి బాటలు వేసినవారం అవుతామన్నారు. కరోనా లాంటి కష్ట కాలాన్ని అధిగమించి పేదలు జీవితాలు సాఫీగా సాగిపోడానికి ప్రభుత్వం అందించిన చేయూతను గుర్తుంచుకోవాలని మనవి చేశారు. పిల్లలకు ప్రభుత్వం సకలం సమకూర్చి చక్కని విద్యను అందిస్తోందని, వివిధ పథకాల కింద అర్హులైన అందరికి తారతమ బేధం లేకుండా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని ప్రతి కుటుంబ ఇబ్బందులను ఇంత బాధ్యతగా చూచుకునే ప్రభుత్వాన్ని ఏనాడైనా చూశారా అని ప్రజలకు వివరించారు. ప్రజలు చెప్పిన సమస్యలను కూడా శ్రద్ధగా విన్నారు. వాటి పరిష్కారానికి అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిచ్చారు. కాలనీ శివారులో నిర్మించ తలపెట్టిన కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే పీఆర్కే శంకుస్థాపన చేశారు. పేటసన్నెగండ్ల ఎస్సీ కాలనీ అనంతరం శ్రీ చక్ర సిమెంట్స్ కాలనీలో ఎమ్మెల్యే గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి, సీఐ డి జయకుమార్, ఎస్ఐ రామాంజనేయులు, గ్రామ సర్పంచ్ జవ్వాజీ నాగేంద్రం, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, ఎంపీటీసీలు కొంగర ఇందిరాదేవిసుబ్రమణ్యం, గాడిపర్తి రమాదేవిపూర్ణయ్య, మాజీ ఎంపీపీ పంగులూరి చినవెంకటనర్సయ్య, మాచర్ల నియోజకవర్గంలో 157వ రోజు కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో పార్టీ స్థానిక నేతలు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల ఏర్పాటు ప్రాంతాలను పరిశీలించిన పీఆర్కే



కమిషనర్ రమణబాబుతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: పట్టణంలోని బహిరంగ ప్రదేశంలో ఎక్కువ ప్రజలు ఉండే ప్రాంతాల్లో ఆరు పబ్లిక్ టాయిలెట్లు రూ. 60 లక్షలతో నిర్మాణం చేయనున్నట్లు ప్రభుత్వం విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు. నూతనంగా పట్టణ పరిధిలో ఆరు ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం నిమిత్తం రూ. 60 లక్షలు నిధులు మంజూరు కాగా, నిర్మించాల్సిన ప్రదేశాలను ఆయన మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, కమిషనర్ రమణబాబుతో కలిసి సందర్శించి స్థలాలు సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పట్టణానికి వచ్చే మహిళలు, పురుషులు ఇబ్బందులు పడకుండా బస్టాండ్ సమీపంలో, ప్రభుత్వ ఆసుపత్రి, 31వ వార్డులోని ఎస్సీ కాలనీ, సాగర్ రింగ్‌రోడ్డులోని మరో రెండుప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్లు నిర్మాణం చేయనున్నట్లు వెల్లడించారు. త్వరలోనే పనులు కేటాయించి త్వరిత గతిన పూర్తి చేస్తామన్నారు. ఎక్కడా ఏఒక్కరూ ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఈ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చూసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించి స్థలాలను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కోలూరి నరసింహారావు, మాచర్ల చిన్న ఏసోబు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కె.కోటయ్య, వార్డుల కౌన్సిలర్లు, పురపాలక సంఘ అధికారులు ఎంపీపీ బూడిద శ్రీను పాల్గొన్నారు. అనంతరం నిర్మాణ పనులకు సంబంధించి చేపట్టాల్సిన అంచనాలు త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ రమణబాబుకు ఆదేశించారు.

ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి

- రూ. 12 కోట్లతో ఇంటింటికీ మంచినీటి పథకం
- పీఆర్కే చొరవతో మంచినీటి పథకం
- మంత్రి సురేష్, పీఆర్కేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిల్
- 16 అంశాలు ఏకగ్రీవ ఆమోదం



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు



మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్

మాచర్ల: పట్టణంలో రూ. 12 కోట్లతో మంచినీటిని ఇంటింటికీ ప్రతి రోజూ అందించేందుకు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చొరవతో పనులకు అనుమతులు లభించాయని చెప్పారు. చొరవ చూపిన మంత్రి ఆదిమూలపు సురేష్, పీఆర్కేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పురపాలక సంఘం కౌన్సిల్ అభినందనలు తెలిపింది. సోమవారం పురపాలక సంఘం సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పురపాలక సంఘం పాలక సంఘం ఏర్పడినప్పటి నుంచి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. ప్రతి వార్డులో అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు, సమష్టి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 15వ ఆర్థిక గ్రాంటు కింద నూతనంగా నిర్మించనున్న గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్, కంపాక్టర్ బిన్స్, వే-బ్రిడ్జ్, బ్యూటిఫికేషన్ రూ. 40 లక్షల పనులు కేటాయించడానికి మున్సిపాలిటీ తీర్మానం చేసింది. పురపాలక సంఘ మెయిన్ పంప్‌హౌస్ నుంచి లక్షల లీటర్ల నీటిని పంపించేదుకు వివిధ సామాగ్రి కొనుగోలుకు రూ. 99.09 లక్షలకు పిలవగా షార్ట్ టెండర్‌గా రూ. 84 లక్షలకు వడ్డెర కార్పొరేషన్‌కు పనులు కేటాయిస్తూ తీర్మానం చేశారు. సూర్యబలిజ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ. 5లక్షలు ఆమోదం తెలిపింది. గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా 23వ వార్డులో వివిధ ప్రాంతాల్లో పనులు చేయడానికి 22వ వార్డులో సీసీ రోడ్డులు, 22వ వార్డులో దేరంగుల లక్ష్మి, 27వ వార్డులో సచివాలయాన్ని రిపేర్ చేయించుటకు నిధులు కేటాయిస్తూ మున్సిపాల్టిలో కౌన్సిల్ తీర్మానం చేసింది. మొత్తం 16 అంశాలను పురపాలక సంఘం ఆమోదించి తీర్మానం చేసింది. ఈ సందర్భంగా ఆయా వార్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయలేదని, తహినియత్ బేగం కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా తమ సచివాలయ అడ్మిన్ సరిగా పనిచేయడం లేదని షేక్ సుభాని మదార్‌సాహెబ్‌లు మాట్లాడారు. దీని పై సమగ్ర వివరాలు సేకరించి వివరాలు తీసుకోవాలని కమిషనర్ రమణబాబుకు మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ సూచన చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కౌన్సిలర్లకు తెలపలేదని తెలిపారు. ఇటువంటి లోపాలు రాకుండా చర్యలు తీసుకుంటామని రమణబాబు కౌన్సిలర్లకు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పోలూరి నరసింహారావు, మాచర్ల చిన ఏసోబు, కౌన్సిలర్లు ఎం రామాంజనేయరెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, చవ్వా అనిత, గట్ల అరుణ, షేక్ మస్తాన్, మందా సంతోష్, కలివెల జ్యోతి, రామగాని రమణ, బత్తిన వేణు, సిద్దయ్య, కో ఆప్షన్ సభ్యులు అనంతరావమ్మ, షేక్ యాసిన్, అల్లి జీవన్, పురపాలక సంఘ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి

సీఐ జయకుమార్



కారెంపూడి: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రుల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చాలని కారెంపూడి సీఐ దార్ల జయకుమార్ విద్యార్థులకు హితవు పలికారు. స్థానిక మోడల్ స్కూలు విద్యార్థులతో సోమవారం సాయంత్రం సీఐ జయకుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చెడు వ్యసనాలకు లోనైన యువత జీవితాలు ఏ విధంగా నాశనం అవుతున్నాయో వివరించి, చెడు వ్యసనాలకు చాలా దూరంగా ఉండాలని హితవు పలికారు. తెలిసీ తెలియని వయస్సులో బైక్‌లు నడపడం కూడా మంచిది కాదని తల్లిదండ్రులు వారికి బైక్‌లు ఇవ్వోద్దని కోరారు. అలాగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల చదువు సంధ్యలపై వారి వ్యాపకాలపై చాలా అప్రమత్తంగా ఉండాలని సీఐ కోరారు. పిల్లలు బైక్‌లు వేగంగా నడపడం చేస్తున్నారని ఏదైనా ప్రమాదం జరిగితే వారి చదువుకు ఇబ్బంది రావడంతో పాటు కుటుంబం మొత్తం ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మనస్సంతా చదువుపైనే లగ్నం చేయాలని హితవు పలికారు. ప్రిన్సిపల్ ఎస్ నయోమి, వైస్ ప్రిన్సిపల్ శుభశ్రీ, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణపై అవగాహన



పిడుగురాళ్ల: మానవ అక్రమ రవాణా నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బీబీఏ పల్నాడు జిల్లా కో ఆర్డినేటర్ ఏడుకొండలు అన్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో ఆర్‌పీఎఫ్ కార్యాలయంవద్ద, రైల్వే స్టేషన్‌లో ఐపీఎఫ్, పీజీఆర్‌ఎల్, ఏఎస్‌ఐపీఎఫ్, పిజిఆర్‌ఎల్ సిబ్బంది ప్రపంచ మానవ అక్రమ రవాణాపై ప్రయాణికులకు అవగాహన కలిప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మికుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా రైళ్లల్లో కూడా మహిళల అక్రమ రవాణా తరలింపు, మాదక ద్రవ్యాలను తరలిస్తున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మనం ప్రయాణించే సమయంలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే తమకు తెలియజేయాలని ఆయన సూచించారు. అనంతరం రెండు రైళ్లల్లో వెళ్తున్న ప్రతి ఒక్కరికి మానవ అక్రమ రవాణ సంబంధించిన కరపత్రాలను అందజేసి వారికి అవగాహన కల్పించారు.

సమష్టిగా నగర పంచాయతీ అభివృద్ధికి కృషి

చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ

దాచేపల్లి : వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో నగర పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, అభివృద్ధి మా ప్రధాన ఎజెండా అని చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అన్నారు. సచివాలయం-1లో నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ సుబ్బమ్మ అధ్యక్షతన సోమవారం జరిగింది.

నగర పంచాయతీలో చేపట్టాల్సిన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలకు కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన తీర్మానాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. చైర్‌పర్సన్ సుబ్బమ్మ మాట్లాడుతూ...స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహకారంతో నగర పంచాయతీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. నగర పంచాయతీలో గుర్తించిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తున్నామని, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. నారాయణపురం ఆర్ అండ్‌బీ బంగ్లా సెంటర్ నుంచి నడికుడి వార్డు సచివాలయం వరకు రూ.3.50 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే ఈ పనులు పూర్తిచేసి రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చైర్‌పర్సన్ సుబ్బమ్మ చెప్పారు. జగనన్న కాలనీలో అర్హులైన వెయ్యి మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు త్వరలో ఇస్తామని, ఇప్పటికే దాచేపల్లి, నడికుడి, నారాయణపురం, ఇరికేపల్లిలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చురుగ్గా జరుగుతున్నాయని ఆమె వ్యాఖ్యనించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులు మద్దతు తెలపాలని, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సభ్యులు ఆసక్తి చూపించాలని చైర్మన్ సుబ్బమ్మ కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలు, కులాలకు అతీతంగా పథకాలు అమలు చేస్తున్నారని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులతో కలిసి సభ్యులు చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ సుబ్బమ్మ కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు షేక్ మస్తాన్‌బీ, కొమెరబత్తిన అన్నపూర్ణ, ఇన్‌చార్జి కమిషనర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జరభద్రం

- అప్రమత్తతే ఆయుధం
- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- మురుగునీరు లేకుండా చర్యలు చేపట్టాలి



డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

గురజాల : వర్షాకాలం వచ్చిందంటే చాలు సీజనల్ వ్యాధుల కాలం వచ్చినట్లే. సీజనల్ వ్యాధులు ఈ కాలంలో అధికంగా వస్తుంటాయి. వర్షాకాలంలో వాతావరణ మార్పుల వల్ల, అపరిశుభ్రత వల్ల కీటక జనీత వ్యాధులైన మలేరియా , డెంగీ, చికెన్ గున్యా వంటి మెదడు వాపు వ్యాధి ,ఫైలేరియా వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రజల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సైతం అప్రమత్తం చేసింది. ప్రజలకు పరిశుభ్రత , సీజనల్ వ్యాధులు నివారణపై అవగాహన కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించారు.

పరిసరాలు పరిశుభ్రతే ఆయుధం...

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఉండడానికి మన ఇంటితో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట మురుగు నీటిలో దోమలు గుడ్లుపెట్టి దోమలు వృద్ధికి దోహదపడతాయి. దోమలు గుడ్లు పెట్టకుండా ఉండేందుకు పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలి. పాత టైర్లు, కూలర్లు, వాడిపారేసిన టైర్లు, కుండలు, చిన్న చిన్న ప్రాంతాల్లో నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలి. కాలువలు, గుంతల్లో అయిలు, దోమల నివారణ మందు చల్లాలి.

ప్రతి శుక్రవారం డ్రైడే

ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించే దిశగా వైద్య ఆరోగ్య శాఖ, నగర పంచాయతీ, గ్రామ పంచాయతీ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ, సచివాలయం ఏఎఎన్ఎంలు, వైద్య అధికారులు పాల్గొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు.

అవగాహన కల్పిస్తున్నాం...



వాతావరణంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం . గ్రామాల్లో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలుప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని అవగాహన కల్పించడం జరుగుతుంది. నీటి తోట్టెల్లో నీరు ఎక్కువ కాలం నిల్వ లేకుండా చూడాలని అవగాహన కల్పించడం జరుగుతుంది.

– పద్మావతి, మాడుగుల వైద్యురాలు

వ్యర్థ రహిత సమాజం కోసం కృషి చేద్దాం



స్వచ్ఛ సర్వేక్షణ్ గోడ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, అధికారులు

రెంటచింతల: కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు వ్యర్థ రహిత సమాజం కోసం సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి కోరారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి ఆమె స్వచ్ఛ సర్వేక్షణ్ గోడ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. భారత ప్రధాని నరేంద్రమోడి 2014 అక్టోబర్ 2న ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా ఈ స్వచ్ఛ సర్వేక్షణ్‌ను చేపట్టడం జరిగిందన్నారు. పరిశుభ్రత వైపు ఒక అడుగు అనే నినాదంతో భారత దేశాన్ని పరిశుభ్రంగా, బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో ముఖ్యంగా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, తడిపొడి చెత్త సేకరణ లాంటి ఇతర అంశాలపై, నివాస పరిసరాలను, మురుగు కాల్వలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు కలిసి ప్రజల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 కార్యక్రమంపై వివరించి వారిలో చైతన్యం తీసుకువచ్చినప్పుడే వ్యర్థ రహిత సమాజం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ సీహెచ్ రామచంద్రరావు, రెంటచింతల కార్యదర్శి జి.అనంత కోటేశ్వరరావు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

సీసీ రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ పీఆర్కే



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: కారెంపూడి శివారులో ఆదినారాయణ కాలనీలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ. 40 లక్షలతో నిర్మించిన రెండు సిమెంటు రోడ్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోమవారం రాత్రి ప్రారంభించారు. పేటసన్నెగండ్ల శివారు ఎస్సీ కాలనీలో గడప గడప కార్యక్రమం పూర్తి చేసుకుని శ్రీచక్ర సిమెంట్స్ కాలనీలో గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వెళ్తూ మార్గమధ్యలో కాలనీలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రభుత్వ విప్ పీఆర్కే ప్రారంభించారు. కాలనీ ప్రజల ఇబ్బందులను గమనించి రెండు సీసీ రోడ్డు నిర్మించడంపై కాలనీవాసులు ప్రభుత్వ విప్ పీఆర్కేను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పార్టీ కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీలాభాయితేజానాయక్, ఎంపీటీసీలు వేముల లింగయ్య, అంతరగడ్డ ఏసోబు, షేక్ ఆరీఫ్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, బొమ్మిన అల్లయ్య, మండల యువత అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బీసీ నాయకుడు కొమెర పిచ్చెయ్య, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కనక దుర్గమ్మకు సారె



కనక దుర్గ అమ్మవారికి భక్తులు విశేషంగా హాజరై సారెను సమర్పించారు. పట్టణంలోని మహిళలందరు అధిక శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా కనక దుర్గమ్మ అమ్మవారికి సారెను ఇచ్చే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని శివాలయం సెంటర్ నుంచి మహిళలు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారికి సారెతోపాటు 108 రకాల తినుబండారాలను తీసుకుని బాజాబజంత్రీయల మధ్య ఊరేగింపుగా కనక దుర్గమ్మ గుడి వద్దకు చేరుకుని భక్తులతో కలిసి అమ్మవారికి సారెను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు అందించేశారు.

-పిడుగురాళ్ల





ఘనంగా ఉద్ధం సింగ్ 83వ వర్ధంతి

పిడుగురాళ్ల: దేశం గర్వించదగ్గ అమరుడు కామ్రేడ్ ఉద్దం సింగ్ 83వ వర్ధంతిని పట్టణంలోని పిల్లుట్ల రోడ్డు జండా చెట్టు సెంటర్‌లో ఎంసీపీఐ కార్మిక సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో ఉన్నారని, అయితే అమర వీరుడు ఉద్దం సింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేక జలియన్ వాలా బాగ్ మారణకాండలో ప్రాణాలతో బయటపడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చుకోవడానికి ఏళ్ల తరబడి నిరీక్షించి లక్ష్య సాధనలో దేశానిఇ్న వదిలి విదేశానికి శ్రమ కోర్చి వెళ్లి సమయం కోసంవేచి ఉండి నరరూప రాక్షసుడైన డయ్యర్‌ను హత మార్చి ఉరి తాడును ముద్దాడిన అమరుడు ఉద్దమ్ సింగ్ అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వీరలంకయ్య, నారాయణ, అంజనేయులు, కోటేశ్వరరావు, వివిధ సంఘాల నేతలు, స్థానికులు పాల్గొన్నారు.